ప్రముఖ వైద్యులు కిషోర్‌బాబు మృతి

పలువురి సంతాపం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు పట్టణ పరిసర ప్రాంతాల్లో ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ వైద్యులు పాకలపాటి కిషోర్‌బాబు అనారోగ్య కారణాలతో శనివారం మృతి చెందారు. నూజివీడు పట్టణంలో సొంతంగా ఆసుపత్రి నిర్మించి పేద, మధ్యతరగతి కుటుంబాలకు పలు రకాలైన వైద్య సేవలందించారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆయన చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందారు. కిషోర్‌బాబు మృతికి పట్టణ ప్రముఖులు, పలువురు వైద్యులు, అనేకమంది రాజకీయ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

కిషోర్‌బాబు (ఫైల్‌ఫొటో)

కోకో రైతుకు వెన్నుపోటు..!

- సిండికేట్‌గా మారిన కంపెనీలు
- ధర కిలో రూ.370కు తగ్గించేసి దోపిడీ
- అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో ధర రూ.700కుపైనే
- చేతులెత్తేసిన ప్రభుత్వం, ఉద్యాన శాఖ
- ఆచరణకు నోచని వ్యవసాయ శాఖా మంత్రి ప్రకటన
- తీవ్రంగా నష్టపోతున్న కోకో రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కోకో రైతులకు ప్రభుత్వం వెన్నుపోటు పొడిచింది. కోకో రైతులకు అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖా మంత్రి చెప్పిన మాటలన్నీ ఒట్టి మాటలుగానే మిగిలిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో ధర రూ.700కుపైగా ఉన్నప్పటికీ కంపెనీలన్నీ సిండికేట్‌గా మారి కిలో కోకోగింజలను రూ.370కు తగ్గించేసి కొనుగోలు చేయడంతో కోకో రైతులు తీవ్ర నష్టాలను మూటగట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం తమను నమ్మించి మోసం చేసిందని, ఉద్యావనశాఖ, జిల్లా ఉన్నతాధికారులు నట్టేట ముంచేశారని కోకో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 75 వేల ఎకరాల్లో కోకో సాగవుతుండగా, జిల్లాలో అత్యధికంగా 33 వేల ఎకరాల్లో రైతులు కోకో సాగు చేస్తున్నారు. కొన్నిచోట్ల కొబ్బరిలో అంతరపంటగా కోకో ఉండగా, మరికొన్నిచోట్ల కోకో సాగును ప్రత్యేకంగా సాగు చేస్తున్నారు. కోకోను సాగు చేసేదంతా అత్యధికంగా కౌలురైతులే. ఎకరాకు రూ.లక్ష నుంచి రూ.లక్షా పది వేల వరకూ ఏడాదికి కౌలు చెల్లిస్తూ కౌలు రైతులు కోకో సాగు చేస్తున్నారు. ఎకరాకు రూ.60 వేలు వరకూ పెట్టుబడి ఖర్చవుతుందని రైతులు చెబుతున్నారు. సరాసరిన మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తోంది. అంతర్జాతీయ మార్కెట్ ధర ప్రకారం కోకో రైతులకు ధర చెల్లించాల్సి ఉంటుంది. కోకో గింజలు కొనుగోలు చేసే కంపెనీలు సిండికేట్‌గా మారి ధరను తగ్గించేసి రైతులను దోపిడీ చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌కు

అనుగుణంగా ధర కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా కోకో రైతులు గడిచిన రెండు నెలలుగా పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మార్చి 17న అమరావతిలో ఉద్యాన శాఖ డైరెక్టర్ కోకో రైతులు, కంపెనీలతో చర్చలు జరిపారు. తర్వాత ఏప్రిల్‌లో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మరోసారి రైతులు, కంపెనీలతో చర్చలు జరిపారు. కిలో ధర రూ.550 వరకూ కొనుగోలు చేస్తామని కంపెనీలు చెప్పాయి. పాత, కొత్త గింజలను 3:1 నిష్పత్తిలో కొనుగోలు చేసేలా నిర్ణయించారు. తర్వాత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కంపెనీలు సిండికేట్‌గా తయారై రైతులను తీవ్రంగా వంచిస్తున్న పరిస్థితి నెలకొంది. జిల్లాలోని ఉద్యానశాఖ అధికారులు, జిల్లా ఉన్నతాధికారులు సైతం కోకో రైతులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో కంపెనీలు మరింత రెచ్చిపోయి ధర అమాంతంగా తగ్గించేసి రైతులను దెబ్బతీస్తున్న పరిస్థితి నెలకొంది.

కిలో ధర రూ.370కు ధమాల్

కోకో గింజల ధర ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో రూ.700కుపైగా ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. కంపెనీలు శనివారం కోకో గింజలు కిలో రూ.370కు తగ్గించేశాయి. మరింత తగ్గిపోతుందని రైతులను బెదిరించి అడ్డగోలుగా కొనుగోలు చేసిన పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కిలో రూ.370కు విక్రయించడంతో కనీసం కౌలు ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందంటూ రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. డిసెంబర్ నుంచి మే నెలాఖరు వరకూ కోకో సీజన్ ఉంటుంది. పంట వచ్చిన తరుణంలో కంపెనీలన్నీ సిండికేట్‌గా మారిపోయి ధర తగ్గించేసిన పరిస్థితి ఏర్పడింది. కంపెనీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా అడిగే నాథుడే లేకుండాపోయాడు. ప్రభుత్వం కోకో రైతులకు న్యాయం చేస్తామని మాటిచ్చి వెన్నుపోటు పొడిచిందని కోకో రైతులు గగ్గోలు పెడుతున్నారు.

గత్యంతరం లేక కిలో రూ.370కే విక్రయించాను

తాణింకి శ్రీను, కోకో కౌలురైతు, ద్వారకాతిరుమల మండలం

మూడున్నర ఎకరాల్లో కౌలుకు తీసుకుని కోకో సాగు చేశాను. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ధర పెరుగుతుందని ఆశించాం. శనివారం ధర కిలో రూ.370కి తగ్గించేశారు. మరింత తగ్గే అవకాశం ఉందని చెప్పడంతో ఐదు క్వింటాళ్ల గింజలను కిలో రూ.370కు విక్రయించేశాను. దీంతో తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఏర్పడింది. మంత్రులతో చర్చలు జరగడంతో ధర పెరుగుతుందని ఆశించినా జరగలేదు.

టన్నున్నర గింజలు అలానే ఉన్నాయి

జి.సాయిబాబు, కౌలురైతు, తడికలపూడి

20 ఎకరాలను కౌలుకు తీసుకుని కోకో సాగు చేశాను. ఎకరాకు రూ.లక్షా పదివేలు చెల్లించేలా కౌలుకు తీసుకున్నాం. డిసెంబర్ నుంచి మే నెల వరకూ ముమ్మరంగా కోకో సీజన్ ఉంటుంది. ధర పెరుగుతుందని టన్నున్నర గింజలు ఉంచాం. ప్రస్తుతం ధర రూ.400 లోపుకు తగ్గిపోయింది. తక్కువ ధరకు అమ్మితే తీవ్రంగా నష్టపోతాం. ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వమే కోకో రైతులను ఆదుకోవాలి.

రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యాన శాఖ పట్టించుకోలేదు

కె.శ్రీనివాస్, రైతుసంఘం జిల్లాకార్యదర్శి

వ్యవసాయ మంత్రి సమక్షంలో చర్చలు జరిగాయి. కంపెనీలతో మాట్లాడి ధర నిర్ణయిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరల నిర్ణయంపై ప్రకటన చేయలేదు. ఉద్యాన శాఖ పట్టించుకోలేదు. కంపెనీలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతులు ఆవేదన చెందుతున్నా ప్రభుత్వం, అధికారుల్లో చలనం లేదు. ప్రభుత్వం స్పందించే వరకూ పోరాటం ఆగదు.



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న సిపిఎం నేతలు

నాలుగు వారాలుగా వేతనాల్లేవు

సిపిఎం బృందం వద్ద ఉపాధి హామీ కూలీల ఆవేదన

ప్రజాశక్తి - ముసునూరు

నాలుగు వారాలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధి కూలీలు సిపిఎం బృందం వద్ద వాపోయారు. సిపిఎం బృందం శనివారం మండలంలోని ముసునూరు తదితర గ్రామాల్లో పర్యటించి ఉపాధి పనులను సందర్శించి అక్కడి కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా పలువురు కూలీలు మాట్లాడుతూ నాలుగు వారాలుగా ఉపాధి కూలీల వేతనాలు అందలేదని, పని ప్రదేశంలో తాగునీరు, నీడ వంటి మౌలిక సదుపాయాలు లేవని వాపోయారు. తమకు ఒక వారం పని ఉంటే, మరొక వారం పని లేదని, లేదా కొందరికి పని చూపి మరికొందరికి పని లేదంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని చేసే ప్రదేశంలో గంట పని చేశాక, ఐదు నిమిషాలు బ్రేక్ సమయం ఇవ్వాలని, అలాగే తాగునీరు, టెంట్, మెడికల్ కిట్ ప్రతిచోటా అందుబాటులో ఉంచాలని అన్నారు. నిత్యావసరాల ధరలు రోజురోజుకీ పెరుగుతున్నందున ఉపాధి పనులను వంద రోజుల నుంచి రెండొందల రోజులకు పెంచాలని కోరారు. వేతనం రూ.307 నుంచి రూ.600కు పెంచాలన్నారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఉపాధి కూలీలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి కొడవలి శ్రీనివాస్, ఉపాధి కూలీలు, మేట్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మండలంలోని కృష్ణపురంలో పలువురు బాధితులను ఆయన శనివారం పరామర్శించారు. కృష్ణవరంలో అనారోగ్యంతో బాధపడుతున్న తెలుగుదేశం నాయకులు అన్నే అప్పారావును పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. అదే గ్రామంలోని ఇటీవల మరణించిన సుబ్బమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గ్రామంలో పలు రకాలైన పెన్షన్లు, నివేశన



బాధితులను పరామర్శిస్తున్న మంత్రి పార్థసారధి

స్థలాలు, నూతనంగా నిర్మించుకునే ఇళ్లకు రుణాలు, బిసి, ఎస్‌సి కార్పొరేషన్ రుణాలకు సంబంధించి, అంగన్వాడీ సెంటర్ నిర్మాణం గురించి ప్రజలు కోరగా సంబంధిత అధికారులను సమస్యలను పరిష్కరంచాలని ఆదేశించారు. తొలుత జెడ్‌పిటిసి మాజీ సభ్యులు మనవరాలి నూతనవస్త్ర కార్యక్రమంలో పాల్గొని ఆమెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి అలుపెరుగని కృషి

రోడ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు

ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ప్రజల సంక్షేమానికి అలుపెరుగని కృషి చేస్తున్నామని ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి అన్నారు. ఏలూరు 49వ డివిజన్ లక్ష్మీ నగర్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన శనివారం పర్యటించారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించడంతో పాటు స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిలో తక్షణం చేపట్టాల్సిన పనులకు సంబంధించి అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ బడేటి చంటి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టిడిపి సానుభూతిపరులు నివశించే



లక్ష్మీనగర్‌లో పర్యటిస్తున్న ఎంఎల్‌ఎ బడేటి చంటి

ప్రాంతాల్లో అసలు అభివృద్ధి పనులు చేపట్టలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజకీయాలను పక్కన పెట్టి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. లక్ష్మీనగర్‌లో రెండు రోడ్లకు రూ.40 లక్షల గ్రాంట్ కేటాయించామని, కొత్తగా మరో రోడ్డు నిర్మాణానికి రూ.9.80 లక్షలు మంజూరు చేశామని, మొత్తంగా రూ.50 లక్షలతో అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. లక్ష్మీనగర్‌లో డ్రెయిన్లు పూడిక తీయకపోవడం వల్ల నీరు నిలిచిపోతోందని స్థానికులు తన దృష్టికి తీసుకొచ్చారని, ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని డిఇ తాతబ్బాయిని ఆదేశించినట్లు తెలిపారు. ఏలూరు నగరంలో పలుచోట్ల ఖాళీస్థలాలు వర్షపు నీరు, వ్యర్థాలతో ఉండడం వల్ల చుట్టుపక్కల నివశించేవారు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. రానున్న 15 రోజుల్లో ఖాళీ స్థలాలను శుభ్రం చేయడంతో పాటు ఎత్తు పెంచుకోవాలని సూచించారు. స్థల యజమానులకు కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేస్తారని చెప్పారు. అప్పటికీ పరిస్థితుల్లో మార్పు లేకపోతే ఆ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కోఆప్షన్ సభ్యులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటా

చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్

ఘనంగా పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి అలుపెరుగని కృషి చేస్తానని ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు తాను ఎప్పుడూ రుణపడి ఉంటానన్నారు. మార్కెట్ కమిటీ యార్డ్ వద్ద ఆయన శనివారం ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు వేడుకల్లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తనను నమ్మకంతో గెలిపించారన్నారు. అటువంటి ప్రజలకు తాను

ఎంఎల్‌ఎకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నేతలు

ఎప్పటికీ రుణపడి ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు పాల్గొన్నారు.

రూ.17 లక్షల విలువైన వస్తువులు ఉన్న హ్యాండ్‌బ్యాగ్‌ను రైలులో మరిచిపోయిన మహిళ

తిరిగి అప్పగించిన రైల్వే పోలీసులు

కృతజ్ఞతలు తెలిపిన మహిళ

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

రైలులో ప్రయాణికురాలు పోగొట్టుకున్న రూ.17 లక్షల విలువైన వస్తువులు కలిగిన హ్యాండ్ బ్యాగ్‌ను ఏలూరు రైల్వే పోలీసులు తిరిగి ఆమెకు అప్పగించారు. ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్ తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడ నగరానికి చెందిన రమాదేవి బంధువుల వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు విజయవాడ నుంచి పెద్ద తిరుపతి బయలుదేరి వెళ్లింది. తిరిగి కాకినాడ పోర్టు రైలు బండిలో తిరుపతి నుంచి విజయవాడకు ప్రయాణమైంది. శనివారం ఉదయం ఆమె విజయవాడ రైల్వే స్టేషన్‌లో రైలు దిగి తనతో వెంట తెచ్చుకున్న హ్యాండ్ బ్యాగ్‌ను వదిలి ఇంటికి వెళ్లిపోయింది. ఇంటికి వెళ్లిన తర్వాత చూసుకునేసరికి హ్యాండ్ బ్యాగ్ లేకపోవడంతో వెంటనే విజయవాడ జిఆర్‌పి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసింది. బ్యాగులో 21 తులాల బంగారు ఆభరణాలు, నగదు ఉన్నాయని ఆమె వారికి తెలియజేసింది. వెంటనే విజయవాడ రైల్వే పోలీసులు ఏలూరు రైల్వే పోలీసులను అప్రమత్తం చేశారు. రైల్వే ఎస్ఐ సైమన్ కాకినాడ పోర్టు రైలు బండిని ఏలూరు రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేసి రమాదేవి ప్రయాణించిన భోగిలో ఉన్న హ్యాండ్ బ్యాగులు టిటి సహాయంతో స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయాన్ని విజయవాడ రైల్వే పోలీసులకు తెలిపారు. సమాచారం అందుకున్న రమాదేవి ఏలూరు జిఆర్‌పి రైల్వేస్టేషన్‌కు శనివారం మధ్యాహ్నం చేరుకున్నారు. ఏలూరు రైల్వే ఎస్ఐ సైమన్ తన సిబ్బందితో కలిసి రమాదేవికి ఆమె పోగొట్టుకున్న బ్యాగును తిరిగి అప్పగించారు. ఆ బ్యాగులో ఉండాల్సిన 21 తులాల బంగారు ఆభరణాలు, రూ.13,500 నగదు, ఇంటి తాళాలు ఒక సెల్ ఫోన్ ఉన్నట్లు గుర్తించి మొత్తం వస్తువులతో కలిపి ఆమెకు అప్పగించారు. రైల్వే డిఎస్‌పి రత్నరాజుకు, విజయవాడ రైల్వే సిఐ దుర్గారావుకు, రైల్వే ఎస్ఐ సైమన్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బ్యాగ్‌ను తిరిగి ప్రయాణికురాలికి అప్పగించినందుకు ఏలూరు రైల్వే

మహిళకు హ్యాండ్‌బ్యాగ్ అందిస్తున్న రైల్వే పోలీసులు

ఎస్ఐ సైమన్‌కు రైల్వే ఉన్నతాధికారులు ప్రశంస పత్రాన్ని అందించారు. బ్యాగ్‌ను ప్రయాణికురాలికి అప్పగించేందుకు ఏలూరు జిఆర్‌పి, ఆర్‌పిఎఫ్ పోలీసులు సహకరించారు.

హాస్టల్‌కు నైట్ వాచ్‌మెన్‌ను నియమించరూ..!

విద్యార్థుల తల్లిదండ్రుల వేడుకోలు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలోని ప్రభుత్వ బాలుర బిసి వసతి గృహంలో నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని వసతి గృహంలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన నైట్ వాచ్‌మెన్ ఆంజనేయులు ఈ ఏడాది మార్చి ఏడో తేదీన ఇక్కడి నుంచి కృష్ణాజిల్లా పెదన హాస్టల్‌కు బదిలీపై వెళ్లారు. బదిలీ అయిన ఆంజనేయులు స్థానంలో పల్లెతాళ్లపాలెం నుంచి శ్రీనివాసరావు అనే వాచ్‌మెన్‌ను ముదినేపల్లికి ట్రాన్స్‌ఫర్ చేశారు. కాని శ్రీనివాసరావు ఇక్కడ హాస్టల్లో జాయిన్ అవ్వలేదు. దీంతో సుమారు రెండు నెలల నుంచి హాస్టల్లో నైట్ వాచ్‌మెన్ లేకపోవడంతో వార్డెన్ సురేష్‌బాబు రాత్రివేళ వాచ్‌మెన్ విధులు కూడా నిర్వహించాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. దీంతో రాత్రివేళ వార్డెన్ పిల్లల వద్ద పడుకోవాల్సి వస్తుందని అంటున్నారు. అంతేకాకుండా

ముదినేపల్లిలోని బాలుర బిసి వసతి గృహం

ఇక్కడ వార్డెన్ సురేష్ బాబు కొల్లేటికోట హాస్టల్‌కు ఇన్‌ఛార్జిగా వ్యవహరిస్తున్నారని, వాచ్‌మెన్ లేకుండా హాస్టల్ ఎలా నిర్వహిస్తారని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. హాస్టల్ నిర్వహణలో వాచ్‌మెన్ కీలక పాత్ర వహించాల్సి ఉందని, వెంటనే నైట్ వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేయాలని జిల్లాస్థాయి అధికారులను విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

రోడ్లు ఇలా.. ప్రమాదాలు అలా..!

రోడ్లన్నీ మరమ్మతులు చేసి ప్రయాణం సాఫీగా సాగేలా అభివృద్ధి చేస్తున్నాం.. ఇదీ కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం చెబుతున్న మాటలు. అయితే జాతీయ రహదారి నుంచి పంచాయతీరాజ్ రోడ్ల వరకూ ఇంజినీరింగ్ లోపాల వల్ల చోటుచేసుకుంటున్న ప్రమాదాలపై ఎవరూ దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వైసిపి ప్రభుత్వ హయాంలో రోడ్ల అభివృద్ధి మాట అటుంచి నిర్వహణను సైతం గాలికొదిలేయడంతో జనం నానావస్థలు పడ్డారు. ఎన్నికల ముందు రోడ్లు వేస్తున్నట్లు ఆ ప్రభుత్వం హడావుడి చేసినా ఆ పనులు చాలా పరిమితంగానే సాగాయి. కూటమి అధికారంలోకి రాగానే సంక్రాంతిలోపు రోడ్లన్నింటికీ మరమ్మతులు నిర్వహించారు. గోతులు పూడ్చటంతో వాహనదారుల కష్టాలు కొంత తొలగాయి. దీంతో జనం కొంత ఉపశమనం పొందారనడంలో ఎటువంటి సందేహమూ లేదు. అయితే తాజాగా జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి రోడ్లపై ప్రమాదాలు పెరగడంతో మరోసారి రోడ్ల పనులపై చర్చ తెరపైకి వచ్చింది. జాతీయ రహదారిపై ఇటీవల గుండుగొలను, కలపర్రు టోల్‌ప్లాజా సమీపంలో కార్లు డివైడర్ దాటి దూసుకొచ్చి ఎదురుగా వస్తున్న కార్లను ఢీకొనడం గగుర్పాటు కల్గించింది. ఉంగుటూరు మండలం బాదంపూడి శివార్లలో జాతీయ రహదారికి సమీపంలో లారీ ఆర్‌టిసి బస్సును ఢీకొన్న తీరు అందరినీ భయభ్రాంతులకు గురిచేసింది. ఆర్‌టిసి డ్రైవర్ అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందనే చెప్పొచ్చు. ఇక్కడ కూడా ఇంజినీరింగ్ లోపాల వల్లే ప్రమాదం జరిగిందని చెప్పొచ్చు. ఇటీవల జాతీయ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను మంత్రి పార్థసారధి, జిల్లా అధికారులు పరిశీలించి పలు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటించారు. సమావేశ నిర్ణయాలు చూస్తే అద్భుతం, చేతలే తిరోగమనం అన్నట్లు ఉంది వాస్తవ పరిస్థితి. ఇప్పటికీ పెట్రోలింగ్ వాహనాలు జాతీయ రహదారి ప్రధాన కూడళ్ల వద్దో, లేక ఫ్లయ్ ఓవర్ల కింద నిలిపి ఉంచడమే తప్ప పెట్రోలింగ్ పెద్దగా నిర్వహించడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికీ



జాతీయ రహదారిపై ఎక్కడికక్కడ వాహనాలు నిలిపివేస్తున్న పరిస్థితి ఉంటోంది. అయినా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. అలాగే జాతీయ రహదారిపై అపసవ్య దిశలో వాహనాలు ప్రయాణించడం అత్యంత ప్రమాదకరంగా మారుతోంది. కైకరం, పూళ్ల తదితర ప్రాంతాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉన్నా పెట్రోలింగ్ పోలీసులు పట్టించుకున్న దాఖలాల్లేవు. ఇదే పరిస్థితి ఇటు కొయ్యలగూడెం-జీలుగుమిల్లి, గుండుగొలను-కొవ్వూరు జాతీయ రహదారులపైనా పెట్రోలింగ్ అధ్వానంగా ఉందనే విమర్శలు విన్పిస్తున్నాయి.

ఇక ఇంజినీరింగ్ లోపాలు పరిశీలిస్తే ఏలూరు-గుండుగొలను వరకూ చూసినా ఫ్లయ్ ఓవర్ల నిర్మాణం సమయంలోనే కుంగిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. వాహనాల రాకపోకలు సాగుతున్న తరుణంలో ఫ్లయ్ ఓవర్ల పైకి వెళ్లేసరికి రోడ్డు ఎగుడు, దిగుడుగా ఉండటంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. వాటిని శాశ్వత ప్రాతిపదికన సరి చేసే ప్రయత్నం చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇక రోడ్ల నిర్వహణతోపాటు మార్జిన్ల నిర్వహణా చాలా కీలకం. ఎప్పటికప్పుడు జంగిల్ క్లియరెన్స్ చేయడంతోపాటు మార్జిన్లు సక్రమంగా ఉంటే చాలా వరకూ ప్రమాదాలను నియంత్రించే అవకాశం ఉంది. అయితే బాదంపూడి వద్ద రోడ్డు మార్జినే కానరాని పరిస్థితి ఉండటంతో లారీ బస్సుపైకి దూసుకెళ్లింది. తర్వాత మార్జిన్ కొంత సరి చేసే ప్రయత్నం తూతూమంత్రంగా చేశారు తప్ప శాశ్వత ప్రాతిపదికన ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. ఇదే పరిస్థితి తాడేపల్లిగూడెం-కొడేరు రోడ్డులోనూ కన్పిస్తోంది. ఇలా చాలా చోట్ల రోడ్లు నిర్మించేసి చేతులు దులుపుకోవడం తప్ప దానికి అనుగుణంగా మార్జిన్‌ను ఎత్తు చేయడం వంటి చర్యలు చేపట్టకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు సమీక్షలతో సరిపెట్టకుండా క్షేత్రస్థాయిలో పరిస్థితులు చక్కదిద్దేలా రోడ్ల అభివృద్ధికి, మార్జిన్లలో లోపాలు సరి చేయడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనడంలో అతిశయోక్తి లేదు.

- వివిఎస్ఎస్‌వి.ప్రసాద్

పనుల తీరు, ఆలస్యంపై మంత్రి ఆగ్రహం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లులో వివిధ అభివృద్ధి పనులు సరిగా జరగడం లేదని, ఇదేం తీరు అంటూ మంత్రి నిమ్మల రామానాయుడు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో అభివృద్ధి చేస్తున్న అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ భవనం, ఎన్‌టిఆర్ కళాభవన్, రామగుండం పార్క్, అబ్దుల్ కలాం పార్క్‌లను మంత్రి శనివారం పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ హాల్లో సమీక్ష నిర్వహించారు. పార్కులకు ప్రజలు ఆహ్లాదం కోసం వస్తారని, అయితే ఇష్టానుసారంగా చెట్లు, బొమ్మలకు ఆర్టిఫిషియల్ రంగులు వేయడాన్ని మంత్రి తప్పుబట్టారు. దీనికి వాటిని పర్యవేక్షిస్తున్న కమిషనర్, మున్సిపల్ ఇంజినీర్, ఎఇలదే బాధ్యత అని చెప్పారు. దీనివల్ల ప్రజాధనం దుర్వినియోగమవుతుందన్నారు. పనులు ఆలస్యంగా జరగడానికి అధికారులదే బాధ్యతని అన్నారు. మరోసారి ఇలా జరిగితే అధికారులకు మెమోలు తప్పనిసరిగా ఇస్తామని హెచ్చరించారు. సమీక్షలో మున్సిపల్ కమిషనర్ విజయసారథి, ఇంజినీర్ రాజకుమార్, పంచాయతీరాజ్ డిఇఇ రామస్వామి, కూటమి నేతలు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు



సంచార వైద్య శిబిరంలో వైద్యులు

సంచార వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - టి.నరసాపురం

సంచార వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ఎఎం.ఆంజనేయులు సూచించారు. మండలంలోని బొర్రంపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సాయంపాలెం గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన సంచార వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో వడగాల్పులు తగలకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ప్రయాణించాలని ఆయన తెలిపారు. వేసవిలో ద్రవపదార్థాలు తీసుకోవాలన్నారు. మంచానికే పరిమితమైన రోగులకు ఇంటికి వెళ్లి వైద్య సేవలందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి బి.ఏడుకొండలు, సూపర్‌వైజర్ కృష్ణవేణి, ఎఎన్ఎం నాగమణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి గ్రామ కమిటీ ఎన్నికలో వివాదం

అధ్యక్ష పదవి కోసం రెండు గ్రూపుల వాదనలు

ప్రజాశక్తి - ముసునూరు

టిడిపి ముసునూరు గ్రామ కమిటీ ఎన్నిక రసాభాసగా సాగింది. అధ్యక్ష పదవి ఎన్నిక నియామకం కోసం ఇద్దరి పేర్లను పైకి పంపించారు. ముసునూరు గ్రామంలో గ్రామ కమిటీ టిడిపి అధ్యక్ష పదవి ఎన్నికను పరిశీలకులు పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచి అక్కినేని చందు, చొప్పరమెట్ల మాజీ సర్పంచి ఆరేపల్లి శ్రీనివాస్, సమన్వయ కమిటీ, టిడిపి మండలాధ్యక్షులు దేవినేని డలరామ్ ఆధ్వర్యంలో, టిడిపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో శనివారం నిర్వహించారు. అధ్యక్ష పదవికి గార్లపాటి నరసింహారావు, నక్క యోహాన్‌లు పోటీ పడ్డారు. ఇరు గ్రూపుల వారు పదవి తమకంటే తమకంటూ వాదనలు ఆడుకోవడంతో కొంత అలజడి వాతావారణం నెలకొంది. ఈ క్రమంలో పరిశీలకులు పోటీలో ఉన్న ఇద్దరు గార్లపాటి నరసింహారావు, నక్క యోహాన్‌ల పేర్లను జిల్లా, రాష్ట్ర స్థాయికి పంపిస్తామని, జిల్లా, రాష్ట్ర కమిటీ మేరకు నియామకం చేపడతామని తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా చింతా రాంబాబు, కార్యనిర్వహణ కార్యదర్శులుగా, కోశాధికారిగా ఇలా పలు పదవులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువతకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని నిరుద్యోగ యువతకు షార్ట్ టర్మ్ కోర్స్ కింద ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్ కోర్సు లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు స్థానిక డిఎల్‌టిసి సహాయ సంచాలకులు ఎస్.ఉగాది రవి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి కౌశల్ వికాశ్ యోజన కింద ఫీల్డ్ టెక్నీషియన్-ఎయిర్ కండిషనర్ కోర్సులో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను మే 15వ తేదీలోగా కలెక్టరేట్ సమీపంలోని డిఎల్‌టిసి కార్యాలయానికి పంపాలని, వివరాలకు 9493482414 సంప్రదించాలని తెలిపారు.

జగన్నాథస్వామి కళ్యాణ మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మండలంలోని వడాలి శ్రీ జగన్నాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవాలను కైకలూరు ఎంఎల్ఎ కామినేని శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారిని పెండ్లి కుమారుని, శ్రీ రుక్మిణి సత్యభామ అమ్మవారిని పెండ్లి కుమార్తెను చేశారు. నెల 15వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఉత్సవానికి విచ్చేసే యాత్రికుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సింగనపల్లి శ్రీనివాసరావు, కూటమి నాయకులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పివి.రావు జయంతి

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లిలోని రాష్ట్ర దళిత సంఘాల కార్యాలయంలో రాష్ట్ర మాల మహానాడు, అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ శివ నాగ జగన్ బాబూరావు ఆధ్వర్యంలో శనివారం మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివిరావు 73వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ పివి.రావుతో పాటు కలిసి పనిచేసి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పివి.రావు ఢిల్లీ వెళ్లి ఎస్‌సి వర్గీకరణ విషయంలో పోరాడుతూ తన ఆరోగ్య పరిస్థితిని కూడా లెక్కచేయకుండా మాలల కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తి అని అన్నారు. పివి.రావు చేతుల మీదుగా ముదినేపల్లిలో మాల మహానాడు కార్యాలయం కూడా ప్రారంభించినట్లు తెలిపారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో పివి చేస్తున్న పోరాటంలో తను, మాల మహానాడు పళ్లెం శ్యామ్ పివి.రావుతో పాటు పనిచేశామని జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మేడపాటి తంబి, సెక్రటరీ కొప్పుల నాగరాజు, లంకపల్లి సమ్‌సిద్ధు, లంకపల్లి సన్మిత, మట్టా మోహన్ కుమార్, సేవా మరియమ్మ, పుట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

వైద్య విద్యార్థికి గాయాలు

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

బస్సు ఎక్కుతూ అదుపుతప్పి కింద పడి ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థి గాయాలపాలయ్యాడు. తోటి విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా ప్రాంతానికి చెందిన ఎ.అశ్విన్ ఏలూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ ద్వితీయ సంవత్సరం హాస్టల్‌లో ఉంటూ చదువుతున్నాడు. ఈ క్రమంలో శనివారం కళాశాలకు వెళ్లేందుకు బసు ఎక్కుతుండగా అదుపుతప్పి బస్సు చక్రం కింద పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ బస్సును నిలుపుదల చేశాడు. అతని కాలి మడానికి గాయమైంది. వెంటనే వైద్య కళాశాల వైద్యులు అశ్విన్‌కు ప్రథమచికిత్స చేశారు. ప్రస్తుతం అతను ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు.

నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

పలు కేసుల్లో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - చింతలపూడి

పలు కేసుల్లో నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చింతలపూడి సిఐ సిహెచ్.రాజశేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం...మండలంలోని ఫాతిమాపురం వ్యవసాయ మార్కెట్ చెక్‌పోస్ట్ వద్ద శనివారం మధ్యాహ్నం సమయంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. బైక్‌పై వస్తున్న వ్యక్తి పోలీసులను చూసి బైక్ వెనక్కి తిప్పి పరారయ్యేందుకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వ్యక్తి పాత రేవుపూడి గ్రామానికి చెందిన కొప్పుల వెంకటేశ్వరరావుగా గుర్తించారు. ఇతనిపై రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ముఖ్యంగా ఎ.కొండూరు, విస్సన్నపేట, ఆగిరిపల్లి, గన్నవరం, ఉయ్యూరు, విజయవాడ, తిరువూరు, కొండపల్లి, ధర్మాజీగూడెం, నందిగామ, మైలవరం పోలీస్ స్టేషన్లలో సుమారు 35 వరకు దోపిడీ, ఇళ్లల్లో దొంగతనాలు, బైక్ దొంగతనాల కేసులు నమోదై ఉన్నట్లు తెలిపారు. తాజాగా నిందితుడు పామర్రు ప్రాంతంలో ఒక వ్యక్తిని మోసం చేసి అతని వద్ద నుంచి అపహరించిన బైక్‌పై ప్రయాణిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

'క్రాంతి'లో క్రమశిక్షణతో కూడిన విద్య

38 విద్యా వసంతాలతో మండలంలో అగ్రగామిగా హైస్కూల్
ప్రిన్సిపల్ చన్నంశెట్టి అజయ్‌బాబు, కరస్పాండెంట్ చన్నంశెట్టి కృష్ణ



ప్రిన్సిపల్ అజయ్‌బాబు

కరస్పాండెంట్ కృష్ణ

ప్రజాశక్తి - కలిదిండి

38 విద్యా వసంతాలతో మండలంలో అగ్రగామిగా నిలిచిన విద్యా సంస్థ కోరుకొల్లులోని క్రాంతి హై స్కూల్ అని పిన్సిపల్ చన్నంశెట్టి అజయ్‌బాబు, కరస్పాండెంట్ చన్నంశెట్టి కృష్ణ అన్నారు. ప్రజాశక్తికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో వారు మాట్లాడారు. నాటి నుంచి నేటి వరకు శిక్షణలో, క్రమశిక్షణలో సాటి లేని సంస్థ క్రాంతి హై స్కూల్ అన్నారు. నూరు శాతం ఉత్తీర్ణతా ఫలితాలతో పలుమార్లు కలెక్టర్, డిఇఒ, ఎంఎల్‌సిల ద్వారా ప్రశంసాపత్రాలను పొందామని తెలిపారు. 2024 - 25 ఏడాది కూడా నూరు శాతం ఫలితాలు సాధించామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేస్తున్నామన్నారు. టెస్టులు నిర్వహించడం, స్టడీ అవర్స్ ఏర్పాటు, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో కార్పొరేట్‌కు ధీటుగా ఫలితాలు రాబడుతున్నామన్నారు. విద్యతో పాటు యోగా, కరాటే, కూచిపూడి నృత్యం, కోలాటం, అబాకస్, స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్ వంటి వాటిలో శిక్షణ ఇస్తున్నామన్నారు. విద్యార్థుల్లో సమైక్యత, సమానత్వం కోసం రెడ్ డే, బ్లూడే, గ్రీన్ డే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరాలు, ఐ క్యాంపులు, డెంటల్, లెప్రసి వంటి క్యాంపులు నిర్వహిస్తూ వారికి అవసరమైన వస్తువులు సమకూర్చడంతో పాటు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. ఇటీవల క్రాంతి హై స్కూల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేయడమే కాకుండా 40 మందికి గుడివాడ లయన్స్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించినట్లు తెలిపారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు వంట, కిరాణా సామగ్రితో పాటు ఆర్థిక సాయం అందించామన్నారు. వికలాం గులైన విద్యార్థులకు పాఠశాల నుంచి ఆర్థిక సాయం ఇస్తున్నామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన, అనాథ, తల్లిని గాని, తండ్రిని గాని కోల్పోయిన విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పిస్తున్నామన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ నిర్వహణలో పలుమార్లు కలెక్టర్ ద్వారా ప్రశంసాపత్రాలు పొందామన్నారు. 38 ఏళ్లలో 180 వివిధ రకాల ఉచిత క్యాంపులు చేపట్టామన్నారు. ప్రకృతి వైపరీత్య సమయాల్లో సిఎం సహాయ నిధికి పలు మార్లు ఆర్థిక సాయం అందించామన్నారు. అనారోగ్యం, ప్రమాదాలకు గురైన ఉపాధ్యాయులకు అన్నివిధాలా అండగా నిలుస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లోనూ, దేశ, విదేశాల్లోనూ పూర్వ విద్యార్థులు ఉండడం క్రాంతి హై స్కూల్‌కు గర్వకారణమన్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంత వాతావరణంలో అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. సుదూర ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అదనపు తరగతుల ఏర్పాటు కోసం మరో భవనం రూపు దిద్దుకుంటోందన్నారు. పాఠశాల పునఃప్రారంభం నాటికి భవనం పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించామన్నారు. నేటి పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు క్రాంతి హైస్కూల్‌లో విద్యార్థులను చేర్పించి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు.

ప్రతి పంచాయతీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

ఎంపిడిఒకు గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కార్యకర్తల వినతి

వినతిపత్రం అందిస్తున్న పునర్వికాస ఉద్యమ వేదిక కార్యకర్తలు

ప్రజాశక్తి - టి.నరసాపురం

ప్రతి పంచాయతీలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ జి.మణికుమారిని శనివారం కలిసి మండలంలో గ్రంథాలయాల విస్తరణ ఆవశ్యకతపై చర్చించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్తి పన్ను నుంచి గ్రంథాలయాలకు చెల్లించాల్సిన ఎనిమిది శాతం సెస్సును వెంటనే చెల్లించాలని, గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఔత్సాహిక రచయితల పుస్తకాలు 30 శాతం గ్రంథాలయాలు కొనుగోలు చేయాలని, మండలంలో ప్రతి పంచాయతీలో కొత్త గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రస్తుతం డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదలైనందువల్ల ప్రతిరోజూ గ్రంథాలయాలు తెరిచి ఉంచేందుకు సంబంధిత ఉద్యోగులను ఆదేశించాలని వారు కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపిడిఒ మణికుమారి తన పరిధిలో ఉన్న సెస్సు బకాయిలను ఒక వారం, పదిరోజుల్లో జమ చేసేందుకు ప్రయత్నిస్తానని, మిగిలిన అంశాలను సంబంధిత విభాగాల అధికారులతో చర్చించి గ్రంథాలయాల పునర్వికాసానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం (అరసం) రాష్ట్ర కార్యదర్శి బిఎన్.సాగర్, జిల్లా గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్ నాగాస్త్ర, విజన్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురం శ్రీనివాస్, నిమ్మగడ్డ అశోక్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

మురళీనాయక్ ప్రాణత్యాగం దేశం మర్చిపోదు

పలుచోట్ల నివాళి ర్యాలీలు

ఏలూరులో....

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

భారత్, పాక్ సరిహద్దుల్లో జరుగుతున్న దాడుల్లో సైనికుడు ఎం.మురళీనాయక్ వీరమరణం పొందాడని బంజారా భజరంగీ భేరి సంఘం నాయకులు అన్నారు. ఏలూరు దత్తాశ్రమం వద్ద, అశోక్ నగర్ నమస్తే పార్కు వద్ద శనివారం బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో జాతీయ జెండాలు, కొవ్వొత్తులతో నివాళి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు ధరావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ వీరమరణం పొందిన మురళీనాయక్ ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉండి, యువతకు స్ఫూర్తిని కలిగిస్తూనే ఉంటాడన్నారు. మురళీనాయక్ ప్రాణత్యాగాన్ని ఈ దేశం ఎప్పటికీ మర్చిపోదన్నారు. సంఘ జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ పాక్ దుష్ట మూకలతో వీరోచితంగా పోరాడుతున్న భారత సైన్యంలో ఆత్మస్థైర్యం నింపడానికి యావత్ దేశ ప్రజలు ఏకమై సైన్యానికి అండగా నిలవాలని కోరారు. భారతదేశం ఎప్పటికీ ప్రపంచ శాంతినే కోరుకుంటుందన్నారు. కాని దేశ సరిహద్దులు దాటి అమాయక ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటున్న తీవ్రవాదులకు గట్టిగా బుద్ధి చెబుతుందన్నారు. ప్రపంచ శాంతిని నెలకొల్పడానికి ప్రపంచ దేశాలన్ని ఏకం కావాలన్నారు. జిల్లా నాయకులు జరభల వెంకటకృష్ణ, ప్రసాద్, శ్రీఅక్షర, ప్రణవి, హిమజ, గాయత్రి, భువనేశ్వరి, సుధీక్ష, వైష్ణవి, పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

టి.నరసాపురంలో....

టి.నరసాపురం :పాక్, భారత్ సరిహద్దుల్లో దాడుల్లో వీరమరణం పొందిన ఎం.మురళీనాయక్‌కు కృష్ణాపురం గ్రామంలో బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో అశ్రునివాళి పేరుతో కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు జరభల చందానాయక్ మాట్లాడుతూ వీరమరణం పొందిన మురళి నాయక్ ప్రజల హదయాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటారన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి జరభల పూర్ణయ్య, భూక్యా రాంబాబు, భూక్యా భిగన్నాధం, భూక్యా రామప్రసాద్, భూక్యా రాములు, భూక్య పోతురాజు, ధరవత్ కిషోర్ పాల్గొన్నారు.

నూజివీడు టౌన్ : ఆపరేషన్ సింధూరం విజయవంతం కావాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక అమరభవన్ నుంచి చిన గాంధీ విగ్రహం సెంటర్, పొట్టి శ్రీరాములు విగ్రహం మీదుగా అమర్ భవన్ వరకు శనివరాం ప్రదర్శన నిర్వహించారు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, ఉగ్రవాదం నశించాలి, జోహార్ మురళి నాయక్ అనే నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చాలసాని వెంకటరామారావు మాట్లాడుతూ ఇండియన్ ఆర్మీకి దేశం మొత్తం మద్దతు ఉందన్నారు. జవాన్ మురళీనాయక్ వీర మరణం పొందారన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ ఆపరేషన్ సింధూరం విజయవంతం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చాట్ల పుల్లారావు, సిపిఐ నాయకులు ఎన్.నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు మడుపల్లి నాగేంద్రరావు, ఎఐటియుసి నాయకులు కె.కృష్ణ, కె.రామ్మూర్తి, టి.సత్తిబాబు, ఆకునూరి విఘ్నేశ్వరరావు, సిపిఐ సీనియర్ నాయకులు చలసాని వీరభద్రరావు, పిఎసిఎస్ నాయకులు ఒగ్గు ముఖర్జీ, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

180 మందికి ఉచిత వైద్య పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి - కలిదిండి

మండలంలోని భాస్కరరావుపేటలో విజయవాడకు చెందిన పళ్లెం పెద్దేశ్వరరావు హార్ట్ క్లినిక్ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన వైద్యులు కారే బుజ్జిబాబు ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరంలో 180 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్య సేవలందించిన ప్రముఖ కార్డియాలజీ వైద్యులు పళ్లెం ఆకాష్‌ను, వైద్య బృందాన్ని గ్రామస్తులు సన్మానించారు. గ్రామీణ ప్రాంతంలో ఉచిత వైద్య సేవలందించడం అభినందనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు, సర్పంచి గద్దె ఆనంద్‌కుమార్, నీటి సంఘం అధ్యక్షులు మంతెన సుబ్బరాజు, అల్లూరి సతీష్‌రాజు, ముంద్రు బోసు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

వట్టూరి సురేష్ కుమార్ అను నేను పెదతాడేపల్లి గ్రామ నివాసిని. కొన్ని రోజుల క్రితం తాడేపల్లిగూడెంలో నా పాస్‌పోర్ట్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా దారిలో నా పాస్‌పోర్ట్ పోగొట్టుకోవడం జరిగింది. ఆ పాస్‌పోర్ట్ మీద వట్టూరి సురేష్ కుమార్ అని ఉంటుంది. దయచేసి ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది నెంబర్ కు కాల్ చేయగలరు.

వట్టూరి సురేష్ కుమార్
S/o. ప్రభాకరరావు
పెదతాడేపల్లి
డోర్ నెం: 6-68
తాడేపల్లిగూడెం మండలం
సెల్: 90326 24865

ఉపాధి హామీ చట్టం అమలులో ప్రభుత్వాలు విఫలం

టి.నరసాపురం :ఉపాధి హామీ చట్టంలో పొందు పరిచిన అంశాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) జిల్లా కార్యదర్శి కుంచె వసంతరావు విమర్శించారు. టి.నరసాపురం పంచాయతీలోని గండిచెరువులో పని చేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను శనివారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని, మహిళా కూలీలకు అవసరమైన సదు పాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు, వీరంకి వెంకట్రావు, పులి సత్యనారాయణ, కొండపల్లి మంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ సంస్థలను తలదన్నేలా విద్యాబోధన

చినఅమిరం హైస్కూల్ హెచ్‌ఎం అనురాధ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా వారిని మించే విధంగా ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో పది ఫలితాలలో జిల్లాలో మూడో స్థానం సాధించామని చినఅమిరం హైస్కూల్ హెచ్‌ఎం అనురాధ అన్నారు. పదోతరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలో తృతీయ స్థానం సాధించిన మార్గాలను ఆమె ప్రజాశక్తితో పంచుకున్నారు. నేటి పోటీ ప్రపంచంలో చదువుతోనే ఏదైనా సాధ్యమని, ముఖ్యంగా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా మా విద్యార్థులను తీర్చిదిద్దాలని జూన్ నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నామన్నారు. దీంట్లో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని తెలిపారు. ముఖ్యంగా తమ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా చెప్పాలని, ప్రతి ఒక్కరూ ఎలాగైనా మెరుగైన ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి చదివించారని దీంతో జిల్లాలో తృతీయ స్థానం సాధించామన్నారు. అంతేకాకుండా పరీక్షకు 120 మంది విద్యార్థులు హాజరైతే 98 మంది పాసయ్యారని, 82 శాతం ఉత్తీర్ణత సాధించామని తెలిపారు. ఆమోదలపల్లి శివసాయి వెంకట కార్తీక్ జిల్లా ద్వితీయ స్థానం, స్కూల్ ఫస్ట్ 589 మార్కులు సాధించగా, జి.సత్య ప్రకాష్ 572 మార్కులతో స్కూల్ తృతీయ స్థానం, డొక్కు లోకేష్ సత్య 559 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివించే విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి, చదివించాలని ఆమె తల్లిదండ్రులను కోరారు.

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 05 of 2024
బిట్వీన్:
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ భీమవరం,
Rep.by its ఫోర్‌మెన్/బ్రాంచ్ మేనేజర్
శ్రీ ఎ. మాధవరావు ...డిస్ప్యూటెంట్
అండ్
బొడ్డు నిర్మలా కుమారి
అండ్ ఇతరులు ...అపోనెంట్స్
అపోనెంట్ నెం.5: కొర్రకూటి సాయికృష్ణ, S/o. శ్రీనివాసరావు, ఆఫీసు సబార్డినేట్, O/o. ఇరిగేషన్ డిపార్ట్‌మెంటు, ఏలూరు, ఏలూరు జిల్లా.
R/A: ఇంటి నెం. 24B-2B, H/o. కరుణకుమార్ (అడ్వకేట్), పతెబాద్, ఏలూరు, ఏలూరు జిల్లా.
పై నెంబరు దావాలో అపోనెంట్ నెం.5 అను వార్కి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ వారు మీ హాజరు నిమిత్తం ది. 27-05-2025 వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం గం.10:30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై తగు ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో సదరు దావా గ్రంథము మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 27-05-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటరు వారి ఉత్తర్వుల ప్రకారము)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం
ఫోర్‌మెన్, భీమవరం, ప॥గో॥జిల్లా.

నేడు వైసిపి ఆత్మీయ సమ్మేళనం

కుక్కునూరు :స్థానిక చర్చి హాస్టల్ గ్రౌండ్ ప్రాంగణంలో ఈ నెల 11వ తేదీ ఆదివారం వైసిపి మండల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండలాధ్యక్షులు, వైస్ ఎంపిపి తాండ్ర రాజేష్ తెలిపారు. పార్టీని ఎలా ముందుకు తీసుకెళ్లాలో, కార్యకర్తలకు ఎలా అండగా ఉంటూ ముందుకు సాగాలో దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతి నిధులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

BEFORE THE HONOURABLE MOTOR VEHICLES ACCIDENT CLAIMS TRIBUNAL NARASARAOPET
(IN THE COURT OF THE HONOURABLE XIIITH ADDL. DISTRICT JUDGE, NARASARAO PET)
MVOP NO. 153/2022
Between :
శ్రీ పెరంబుదూరి లీల రంగప్రసాద్ మరియు ఇంకొకరు ..... పిటీషనర్లు
వర్సెస్
ఘంటశాల క్రీస్తురాజు మరియు ఇద్దరు రెస్పాండెంట్లు (R1) .... రెస్పాండెంట్లు
రెస్పాండెంట్ నెం.1 : ఘంటశాల క్రీస్తురాజు S/o రాములు, R/o.డోర్ నెం.3-25, శ్రీరామ్‌నగర్, ఇంగిలిపాకలంక, మండవల్లి మండలం, కృష్ణాజిల్లా - 521326
పై నెంబరు కేసు నందు మీరు మొదటి రెస్పాండెంట్ అయివున్నారు. పై కోర్టువారి నుండి మీకు అనేక పర్యాయములు నోటీసులు జారీ చేసినను ఉద్దేశ్య పూర్వకంగా మీకు నోటీసులు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా మీ యొక్క నోటీసు నిమిత్తం ది. 28-5-2025 నాడు వాయిదా అయివున్నది. కావున వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు ప్రత్యక్షంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల పై కేసును మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 28-5-2025
ఇట్లు
కమ్మకల్లు సంగమేశ్వరరావు,
పిటీషనర్ తరపు న్యాయవాది,
మున్సిపల్ కార్యాలయం ఉత్తరం వైపు,
ఎన్ఆర్‌టి సెంటర్, చిలకలూరిపేట.
ఫోన్ : 9912281014.

IN THE COURT OF THE HONBLE Ist ADDL JUNIOR CIVIL JUDGE, ELURU, W.G.Dt
O.S.No. 231/2016
Between:
Pulavarthi Deva Raju and another ...Petitioners/Plaintiffs
And
Ventrapati Rambabu and 4 Others ...Respondents/Defendants
R5: Byvarapu Veeramma, W/o. Veeraraju, Hindu, Female, Aged 40 yrs, R/o. Kavvagunta Village, Eluru (M), W.G.Dt.
మీరు పైన తెలిపిన O.S.No. 231/2016 లోను మీకు 5వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన Hon'ble Ist Addl Junior Civil Judge, Eluru కోర్టు వారి ఉత్తరువు ప్రకారం మీరు ది. 12-05-2025వ సం॥రం ఉదయం గం. 10-30 ని॥లకు హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానముచేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Tumeti Ganga Raju,
Eluru Advocate, Eluru
Dt: 09-05-2025 Cell: 63015 38896

IN THE COURT OF THE HONBLE Ist ADDL JUNIOR CIVIL JUDGE, ELURU, W.G.Dt
I.A.No. 218/2016 in O.S.No. 231/2016
Between:
Pulavarthi Deva Raju and another ...Petitioners/Plaintiffs
And
Ventrapati Rambabu and 4 Others ...Respondents/Defendants
R5: Byvarapu Veeramma, W/o. Veeraraju, Hindu, Female, Aged 40 yrs, R/o. Kavvagunta Village, Eluru (M), W.G.Dt.
మీరు పైన తెలిపిన I.A.No. 218/2016 లోను O.S.No. 231/2016 లోను మీకు 5వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పైన తెలిపిన Hon'ble Ist Addl Junior Civil Judge, Eluru కోర్టు వారి ఉత్తరువు ప్రకారం మీరు ది. 12-05-2025 వ సం॥రం ఉదయం గం. 10-30 ని॥లకు హాజరు కావలెను. లేని యెడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానముచేయుదురని ఇందుమూలముగా తెలియచేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Tumeti Ganga Raju,
Eluru Advocate, Eluru
Dt: 09-05-2025 Cell: 63015 38896

మహారాజశ్రీ డిప్యూటీ రిజిస్ట్రారు ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ ఏలూరు, ఏలూరు జిల్లా
A.A.C.F.No. 06 of 2024
బిట్వీన్:
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ భీమవరం,
Rep.by its ఫోర్‌మెన్/బ్రాంచ్ మేనేజర్
శ్రీ ఎ. మాధవరావు ...డిస్ప్యూటెంట్
అండ్
పోన్నగంటి జగన్
అండ్ ఇతరులు ...అపోనెంట్స్
అపోనెంట్ నెం.1: పోన్నగంటి జగన్, S/o. సూరిబాబు, జనరల్ ఫైనాన్స్ & శారీస్ ఆక్షనీర్, శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం, భీమవరం, ప॥గో॥జిల్లా.
R/A: డోర్ నెం.5-8-55/2, రాజుల వీధి, గ్రంధి శ్రీనివాస్ నగర్, మెంటేవారితోట, భీమవరం, ప॥గో॥జిల్లా.
అపోనెంట్ నెం.6: పురెళ్ళ బాలు, S/o. వీరన్న, డోర్ నెం. 5-8-57, రాజుల వీధి, గ్రంధి శ్రీనివాస్ నగర్, మెంటేవారితోట, భీమవరం, ప॥గో॥జిలా
పై నెంబరు దావాలో అపోనెంట్ నెం.1 మరియు 6 అను వార్కి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ వారు మీ హాజరు నిమిత్తం ది. 27-05-2025 వ తేదీకి వాయిదా వేసినారు. కావున ఆ రోజు ఉదయం గం.10:30 ని॥లకు శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటర్ వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరై తగు ఆక్షేపణలు ఉన్నచో తెలుపుకోవలెను. లేనిచో సదరు దావా గ్రంథము మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేది: 27-05-2025
(శ్రీ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ఆర్బిట్రేటరు వారి ఉత్తర్వుల ప్రకారము)
మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, భీమవరం
ఫోర్‌మెన్, భీమవరం, ప॥గో॥జిల్లా.